వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 206 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-



- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ
- పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక రంగాలపై సానుకూలత..
- సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టులకు కార్యచరణ
- తోడ్పాటు అందిస్తామన్న వాణిజ్య మంత్రి గ్రేస్..

## కలిసి పనిచేద్దాం

### సింగపూర్ వాణిజ్య మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్,

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. -మిగతా 3 లో



## బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

- మరింత సరళతరంగా ఉండేలా చర్యలు
- పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ
- కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

న్యూఢిల్లీ

కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న -మిగతా 3 లో



## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. -మిగతా 3 లో

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు



- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. -మిగతా 3 లో

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తారా..
- మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుంది
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ -మిగతా 3 లో




## మరోమైలు రాయిని దాటిన ఇస్రో

వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,

ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు -మిగతా 3 లో



## 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల

న్యూఢిల్లీ,

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన -మిగతా 3 లో

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

- జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ
- కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు

హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. -మిగతా 3 లో



# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

## తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి



**హైదరాబాద్,**
రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్–మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.

# సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు

## ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసు



**కోల్‌కతా,**
దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.

# 108లో సీపీఆర్ చేసి శిశువు ప్రాణాలను కాపాడిన సిబ్బంది




**మెదక్,**
ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశుకు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.

# 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

## –ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




**న్యూఢిల్లీ,**
వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యూరీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యూరీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.

# పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

## –సీమాందర ఉగ్రవాదం ఇప్పుడు శాపంగా మారింది
## –పాకిస్థాన్‌పై మండిపడ్డ విదేశాంగ మంత్రి జైశంకర్



**ముంబయి,**
తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

# తిరుమలలో వరుస దుర్ఘటనలపై కేంద్రం దృష్టి

## –క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ సెక్రటరీ రాక

**తిరుమల,**



కొన్ని రోజులుగా తిరుమలలో జరుగుతున్న వరస ఘటనలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈనెల 8న తిరుపతి తొక్కిసలాట,13న లడ్డూ కౌంటర్ అగ్నిప్రమాద ఘటనలపై టీటీడీ నుంచి కేంద్ర హోంశాఖ నివేదిక కోరింది. క్షేత్రస్థాయి పరిశీలనకు హోంశాఖ అడిషనల్ సెక్రటరీ సంజీవ్ కుమార్ జిందాల్ ని పంపుతున్నట్లు తెలిపింది. మరో రెండ్రోజుల్లో తిరుమలకు సంజీవ్ కుమార్ జిందాల్ రానున్నారు. అక్కడ పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. టీటీడీ చరిత్రలో ఇలాంటి ఘటనలపై మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. దీంతో ఏం జరుగుతుందోనని టీటీడీ అధికారుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది. కాగా, ఈనెల 8న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. లక్షల్లో భక్తులు రావడంతో టోకెన్లు ముందుగానే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అయితే క్యూలైన్లలో ఒకేసారి భక్తులను వదిలిపెట్టడంతో పెద్దఎత్తున తొక్కిసలాట జరిగింది. దీంతో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులు, గాయపడిన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించారు. బాధితులకు పరిహారం ప్రకటించారు. కాగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

## పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్ లో రాహుల్

**పాట్నా,**



దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన' సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷–ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

(మొదటి తరువాయి)

ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్స్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు. 024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

(మొదటి తరువాయి)

పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్ే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

(మొదటి తరువాయి)

శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

(మొదటి తరువాయి)

విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

(మొదటి తరువాయి)

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కలిసి పనిచేద్దాం

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ పు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

(మొదటి తరువాయి)





లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పర్‌మెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

## సంపాదకీయం

# మంచుగడ్డలా కరిగిపోతున్న విపక్షాల ఐక్యత !

విపక్షాలు ఉమ్మడిగా ప్రజల సమస్యలపై పోరాడడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. పార్లమెంట్ గత శీతాకా సమావేశాల్లో అర్థం లేని చర్చతో అర్థాంతరంగా ముగించేలా చేశారు. రేపటి బడ్జెట్ సమావేశాలు కూడా ఇంతకన్నా గొప్పగా ఉంటాయనుకోవడం భ్రమే. ఎందుకంటే విపక్షాలు ఒక ఎజెండాతో పోతున్నాయి. అధికారపక్షం మరో ఎజెండాతో వస్తోంది. ఈ క్రమంలో అసలు ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ అధికార పక్షం వాటిని పక్కకు పోయేలా చేస్తోంది. చర్చకు రాకుండా చేస్తోంది. ఈ క్రమంలో అధికార పక్షాన్ని నిలదీసే శక్తియుక్తులు విపక్షాల్లో కనిపించడం లేదు. కేవలం రచ్చ చేయడం, వాకౌట్ చేయడం, పార్లమెంట్ ముందు ధర్నా చేయడమే తమ పోరాటంగా మలచు కుంటున్నారు. అందరి లక్ష్యం అధికారమే తప్ప..దేశం, ప్రజలు అన్న ఎజెండా కనిపించడం లేదు. బహుశా ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి భారతదేశంలో మునుపెన్నడూ లేదు. ప్రజలను పట్టించుకోని పాలకులు, ప్రతిపక్షాలను చూస్తున్నాం. ప్రతిపక్షమంటే విమర్శలు చేయడం, పాలకపక్షం అంటే అధికారాన్ని తనివితీరా అనుభవించడం అన్నది రూఢి చేసుకున్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌తో విపక్షాలను ఐక్యం చేసినా అది బలంగా ముందుకు సాగలేక పోతోంది. గత పదేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఇది అర్థం చేసుకోవచ్చు. ప్రధాన సమస్యవేవీ చర్చించవడం లేదు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటివి ఎన్నో సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. నిజానికి పాలకపక్షం గట్టిగా ఉంటే అధికారపక్షం భయంగా ఉంటుంది. నిర్ణయాలు తీసుకునే ముందు జాగ్రత్త వహిస్తుంది. అయితే మోడీ అధికారం చేపట్టాక ఆయనకు అన్నీ కలసి వస్తున్నాయి. గట్టిగా విపక్షం లేకుండా పోయింది. విపక్షం ఉన్నా నిలదీయలేదన్న భరోసా దక్కింది. అసలు పార్లమెంట్‌కు వచ్చి గట్టిగా నిలబడి సమాధానం చెప్పే అవకాశం కూడా మోడీ కల్పించుకోవడం లేదు. పార్లమెంట్ సమావేశాల సమయంలో మోడీ ఎప్పుడూ కనిపించడం లేదు. ఇక ఏదైనా సమస్య లేవనెత్తితే ఎదురుదాడి రాజకీయాలతో సరిపుచ్చు తున్నారు. ఇలా దేశం అంటే పాలకులు,ప్రతిపక్షం అన్న విధంగా మారింది. ప్రజలు, వారి సమస్యలు, దేశం గాలికి ఎగిరిపోయింది. ఈ క్రమంలో విపక్షాల మధ్య ఐక్యత కూడా ఐసుగడ్డలా కరిగిపోతోంది. ఢిల్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి అని ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే వ్యాఖ్యానించారు. కాబట్టి ఇకముందు కూటమి అన్నది ఉండదు. మొత్తంగా ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే గొప్ప. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా నితీశ్ మోడీ చంకలో చేరడంతో కూటమిలో కాంగ్రెస్ పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవా లన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టల పాత్ర కూడా అంతంతమాత్రమే. ఏచూరి మరణంతో అదికూఆడా లేకుండా పోయింది. బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా లెఫ్ట్ పార్టీల నేతలు ఎంచుకున్నారు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ వామపక్షాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో ఒక్క అసెంబ్లీ సీటు గెలిచారు. ఎపిలో అలాంటి అవకాశం కూడా లేదు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లింది. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం లేకుండా పోయింద. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినా...లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒంటరి పోరాటానికే సిద్ధమయ్యారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, మమతా బెనర్జీలు మద్దతు పలికారు. ఢిల్లీలో కాంగ్రెస్ కన్నా ఆప్ బలంగా ఉందన్న వాదనను వీరు తీసుకునివచ్చారు. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే అఖిలేశ్ వ్యవహరించారు. మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమవుతున్నాయి. జమ్మూకశ్మీర్÷–లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు దిగారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోంది. పదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి మధ్యే అన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోటీకి సిద్ధమైంది. ఇదో రకంగా ఆప్‌ను దెబ్బతీసే చర్యగానే చూడాలి. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్ణయించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిం దని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. అయితే కూటమి కట్టడం వల్ల మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లాభించిందనే చెప్పాలి. అవసానదశలో ఉన్న

# రేవంత్ 'ఫార్ములా' ఏమిటో..!?



ఫార్ములా–ఈ రేసు కంపెనీ కేసులో ఏమి జరగబోతోంది? మాజీ మంత్రి కేటీఆర్ ఈ కేసులో ఇరుక్కున్నారా? ఆయనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అరెస్టు చేస్తుందా? చేస్తే ఎప్పుడు? ఇదే కేసులో మరో నిందితుడిగా ఉన్న హెచ్‌ఎండీఏ మాజీ కమిషనర్ అర్వింద్ కుమార్ అప్రూవర్‌గా మారబోతున్నారా? తెలంగాణలో గత కొన్ని వారాలుగా ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి. కేటీఆర్‌ను ఇప్పుడు అరెస్టు చేస్తారు.. అప్పుడు అరెస్టు చేస్తారు అని మీడియాలో ఊహాగానాలు చేస్తున్నారు. అయితే కేసు మాత్రం జీడి పాకంలా సాగుతోంది. ఫార్ములా%–%ఈ వ్యవహారంలో కేటీఆర్ అడ్డంగా బుక్కయ్యారని ప్రభుత్వ వర్గాలు చెబుతుండగా, అసలు అవినీతే జరగనప్పుడు కేసు ఎక్కడ ఉంది? అని కేటీఆర్ ఎదురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎంత బలంగా తన వాదన వినిపిస్తున్నదో.. కేటీఆర్ కూడా అంతే బలంగా తన వాదన వినిపిస్తున్నారు. దీంతో అసలు ఇందులో కేసు ఉందా? ఉంటే కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదు? అన్న అనుమానాలు ఏర్పడుతున్నాయి. ఫార్ములా%–%ఈ వ్యవహారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నారు. ఈ వ్యవహారంలో కేటీఆర్‌పై కేసు కట్టి విచారణ చేయడానికి అనుమతి ఇవ్వవలసిందిగా గవర్నర్ జిష్ణుదేవ్‌కు ప్రభుత్వం ఫైల్ పంపింది. ప్రభుత్వం అడిగింది కదా అని గవర్నర్ వెంటనే అనుమతి ఇవ్వలేదు. మొత్తం ఫైల్‌ను కేంద్ర ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు పంపి అభిప్రాయం చెప్పవలసిందిగా గవర్నర్ కోరారు. తుషార్ మెహతా సూచన మేరకు కేటీఆర్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చారుఆ తర్వాత అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసి అప్పటి అధికారులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డితో పాటు కేటీఆర్‌ను కూడా విడివిడిగా విచారించారు. ఏసీబీ కేసు ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా కేసు నమోదు చేసుకొని ఈ ముగ్గురినీ విచారించారు. ఈ విచారణలో ఏం తేలింది? కేటీఆర్‌ను కేసులో ఇరికించే ఆధారాలు లభించాయా? లేదా? అన్నది సస్పెన్స్‌గానే ఉంది. ప్రభుత్వం చెల్లించిన 55 కోట్లు తమకు అందాయని ఫార్ములా%–%ఈ కంపెనీ అంగీకరిస్తున్నందున ఇందులో అవినీతి జరిగిందని ఎలా చెబుతారు? అని తాను విచారణ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు కేటీఆర్ చెబుతున్నారు. గతంలో ఓటుకు నోటు కేసులో కేసీఆర్ సర్కార్ రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయించి ఇబ్బందుల పాల్జేసింది. నాడు తనను వేధించినందుకు ప్రతీకారం తీర్చుకునే అవకాశం వచ్చినందున ఫార్ములా%–%ఈ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేస్తారన్న అభిప్రాయం బలంగా వ్యాపించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ పెట్టుకున్న పిటిషన్‌ను హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టు కూడా కొట్టివేశాయి. ఈ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని హైకోర్టు కొంత కాలంపాటు ఆయనకు రక్షణ కల్పించింది. దీంతో పిటిషన్లు డిస్మిస్ అయిన తర్వాత ఆయనను అరెస్టు చేస్తారని అందరూ భావించారు. ఇలాంటి కేసులలో నిందితులు వెంటనే హైకోర్టుకు వెళ్లి బెయిలు కోరే అవకాశం లేకుండా శుక్రవారంనాడు అరెస్టు చేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో హైకోర్టుకు సంక్రాంతి సెలవులు ప్రారంభమైనప్పుడు కేటీఆర్‌ను అరెస్టు చేస్తారని భావించారు. సెలవులు ముగిశాయి. కేటీఆర్ ఈడీ విచారణకు కూడా వెళ్లి వచ్చారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఎప్పుడైనా కేటీఆర్‌ను అరెస్టు చేయవచ్చునని ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఆయన లండన్ పర్యటనకు వెళ్లిన తర్వాత చంద్రబాబును అరెస్టు చేశారు. దీంతో సదరు అరెస్టుతో తనకు సంబంధం లేదని, చట్టం తన పని తాను చేసిందని, పోలీసులు చట్ట ప్రకారం చంద్రబాబును ఎత్తారని జగన్‌రెడ్డి అప్పుడు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దీంతో తెలంగాణలో ఈ సంఘటనను గుర్తుచేసుకొని ప్రస్తుతం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నందున కేటీఆర్‌ను కూడా రేపో మాపో అరెస్టు చేస్తారని ప్రచారం మొదలైంది. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లి రెండు రోజులు దాటింది. దీంతో అసలు కేటీఆర్ అరెస్టు ఉంటుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ప్రభుత్వం కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తే రాజకీయంగా తమకు లాభిస్తుందని భారత రాష్ట్ర సమితి నాయకులు మరోవైపు లెక్కలు వేసుకుంటున్నారు. కేటీఆర్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనసులో ఏముందో తెలియడం లేదు. ఆయన గుంభనంగా ఉంటున్నారు. మంత్రులు మాత్రం జైలుకు వెళ్లడానికి కేటీఆర్ సిద్ధంగా ఉండాలని అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. దీంతో మొత్తం వ్యవహారం ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టుగా తయారవుతోంది.

### క్విడ్ ప్రో కో‘లో బలమెంత?

కేటీఆర్‌పై ఏసీబీ అధికారులు కేసులు కట్టి నెల రోజులు అయిపోయినా తదుపరి చర్యలు లేకపోవడంతో అసలు కేసులో బలం ఉందా? అన్న అనుమానాలు సహజంగానే తలెత్తుతాయి. సంబంధిత ఫైలును సొలిసిటర్ జనరల్ క్షుణ్ణంగా పరిశీలించి ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వవచ్చునని గవర్నర్‌కు సూచించినందున కేసులో బలం లేకుండా ఉంటుందా? అనే అనుమానం కూడా అదే సమయంలో ఉత్పన్నమవుతోంది. అవినీతి జరిగింది అనడానికి తగిన ఆధారాలు లేకపోతే ప్రభుత్వం ఇంత హడావిడి ఎందుకు చేస్తుంది? కేటీఆర్‌ను అరెస్టు చేయలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వం అభాసుపాలవుతుంది కదా! ఈ నేపథ్యంలో కేసు పూర్వాపరాల్లోకి వెళదాం. ఫార్ములా%–%ఈ రేసు నిర్వహణకు తొలుత త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఫార్ములా –ఈ కంపెనీతో పాటు గ్రీన్‌కో కంపెనీలో డైరెక్టర్లుగా ఉన్నవారు ఏర్పాటు చేసిన ఏస్ నెక్స్ట్‌జెన్ కంపెనీ, ప్రభుత్వం ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. కారు రేసు నిర్వహణ కోసం తగిన రోడ్లను అభివృద్ధి చేయడం, ఇతర ఏర్పాట్లను చేయడం మాత్రమే ప్రభుత్వం బాధ్యత.

# భారతీయులమన్న భావనే భవితకు భరోసా




కలసి ఉంటే కలదు సుఖం, ఐకమత్యమే మహా బలం వంటివి ప్రాచుర్యం పొందిన నినాదాలు. "చెట్టా పట్టాల్ కట్టుకుని దేశస్థులంతా నడవవలెనోయ్" అన్నాడు గురజాడ. 'ఆవాజ్ దో– హమ్ ఏక్ హై' అనే నినాదం శ్రామికులు ఇస్తూ ఉంటారు. దీనర్థం మేమంతా ఒక్కటే అని గట్టిగా నినదించడం. ఇటువంటివన్నీ దేశ ప్రజలలో ఐక్యతభావాన్ని పెంపొందించి, దేశాన్ని ముందుకు నడిపించే నినాదాలు. ఇటువంటి ఐక్యతే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించింది. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఒక నినాదం ఇచ్చారు. అదేమిటంటే 'ఏక్ హైతో సేఫ్ హై'. దీనర్థం%–% ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటామని. ఇది కూడా పైకి మంచి నినాదంలానే కనపడుతుంది. కానీ దేశ ప్రజలను విడగొట్టడమే ఈ నినాదం లక్ష్యం. హిందువులందరూ ఒకటిగా ఉండాలి అనే రెచ్చగొట్టే నినాదమిది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరో అడుగు ముందుకు వేసి 'బటేంగే తో కటేంగే' (విడిపోతే నాశనం అవుతాం) అన్నారు. హిందువుల్లో భయాలను కల్పించడం ఈ నినాదం ఉద్దేశం. నిజంగా వీరికి హిందువులందరినీ ఏకం చేసే ఉద్దేశం ఉంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చెప్పినట్టు దేశంలో కుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి. అలాగే పురుషులతో సమానమైన హక్కులు ఆచరణలో మహిళలకు ఉండాలి. ఈ రెండూ లేకుండా ఏకం చేయడం అసాధ్యం. మనదేశంలో నేడున్న కుల వ్యవస్థకు పునాది వర్ణ వ్యవస్థ. శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధిస్తున్న పురోగతి గానీ, ఆర్థికాభివృద్ధి వంటివి గానీ ఈ కుల వ్యవస్థను నిర్మూలించలేకపోయాయి. మన దేశాన్ని పాలించిన స్థానిక పాలకులు, తరువాత వచ్చిన మొగలులు, యూరోపియన్ పాలకులు దేశంలో అనేక మార్పులు ప్రవేశపెట్టినా ఎవరూ కూడా ఈ కుల వ్యవస్థను తాకలేకపోయారు. ప్రజలను పుట్టుకతోనే వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా విభజించే ఈ కుల వ్యవస్థ భారతదేశ సనాతన ధర్మంలో భాగం. ఎన్నికలలో గెలుపునకు బ్రహ్మాస్త్రంలా సోషల్ ఇంజనీరింగ్ అనే నేటి రాజకీయ నేతల ప్రోద్బలంతో మరింత బలోపేతమయ్యే దిశలో సాగుతోంది. తాజాగా అసోం ముఖ్యమంత్రి మూడు అగ్రవర్ణాల సేవకే శూద్రులు అని బహిరంగంగానే కుండబద్దలు కొట్టారు. ఇటీవల వీరు 'కులం ఇంట్లోనే బయటకొస్తే హిందువులం' అనే కొత్త నినాదం ఇచ్చారు. ఇది కులవ్యవస్థను మతం ముసుగులో కప్పిపుచ్చడానికే. వాస్తవంగా 'ఇంట్లోనే మతం%–% బయటకొస్తే మనమంతా భారతీయులం' అనే భావనే దేశానికి రక్షగా నిలుస్తుంది. దీనితో పాటే మన దేశంలో మరొక అతిపెద్ద సామాజిక రుగ్మత మహిళల పట్ల వివక్షత. 'ప్రపంచ ఆర్థిక నివేదిక 2024' ప్రకారం లింగ వివక్షత సూచీలో 144 దేశాలకు గాను మన దేశ స్థానం 127. మన పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్ వంటివి లింగ సమానత్వంలో మన కంటే మెరుగ్గా ఉన్నాయి. 'జార్జిటౌన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఉమెన్' సంస్థ నివేదిక ప్రకారం శాంతి, సంరక్షణ వంటి అంశాలలో మన దేశం 128వ స్థానంలో నిలిచింది. మహిళలపై లైంగిక హింస, వేధింపులు, అక్రమ రవాణా వంటి అంశాలలో ఆసియా ఖండంలో ప్రమాదకర దేశం ఇండియా అని ఆ నివేదిక పేర్కొంది. పురిట్లోనే ఆడ శిశువులను చంపేసిన చరిత్రా మనకుంది. వరకట్న దురాచారం నేటికీ కొనసాగుతూనే ఉంది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పట్ల సమానత్వం సాధించకుండా 'ఏక్ హైతో సేఫ్ హై' అనే నినాదం ఎలా సాధ్యమవుతుంది? నేడు మహిళల మీద అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ అత్యాచారాలకు పాల్పడుతున్నది అత్యధికంగా ఆ మహిళలకు సన్నిహితంగా ఉన్నవారే. అంటే మోదీ చెప్పిన ఏక్ హై అనేది వీరికి పూర్తిగా వర్తిస్తుంది. అయితే మహిళకు మాత్రం మోదీ చెప్పిన సేఫ్ అంటే రక్షణ మాత్రం లేకుండా పోయింది. ఆశ్చర్యకరంగా ఈ నినాదాలిచ్చిన వారే ఇటువంటి రాబందుల కొమ్ము కాస్తున్నారు. అందువల్ల మహిళా సమానత్వం, మనుధర్మ వాదుల ద్వారా సాధ్యం కాదు. అసలు సనాతనమంటేనే సమానత్వానికి వ్యతిరేకం. "మహిళలకు పురుషులపై అధిపత్యం ఉండనక్కర లేదు%–% వారిపై వారికి ఉంటే చాలు" అన్నారు మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్ అనే 18వ శతాబ్దపు ప్రముఖ బ్రిటిష్ తత్వవేత్త. నేడు మన దేశంలో సరిగ్గా అదే కరువైంది. మనుధర్మానికి పునాది అయిన ప్రజలను చీల్చి ఉంచే కుల వ్యవస్థను, మహిళల పట్ల వివక్షతను పెంచి పోషిస్తూ... మరోపక్క ఏకం కండి అనే నినాదం ఇవ్వడం... విద్వేషపూరిత, రాజకీయ ప్రయోజనాలతో కూడుకున్నదే. మతం పేరున ప్రజలను మభ్యపెట్టి నిరుద్యోగం, పేదరికం, అసమానతలు, ధరల పెరుగుదల, మహిళలపై అత్యాచారాలు, విద్వేష దాడులు, తెగల మధ్య చిచ్చులు వంటి సమస్యల నుంచి ప్రజలను పక్కదారిపట్టించడానికే ఈ నినాదం. "ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు" అన్నది లెనిన్ చెప్పిన అక్షర సత్యం. మోదీ చెప్పిన కోణం నుంచి కాకుండా మరో కోణం నుంచి చూస్తే ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సకల సమస్యల పరిష్కారానికి అదే నినాదం ఉపయోగపడుతుంది. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యమైతేనే నేటి దేశ సమస్యలను పరిష్కారం చేసుకోగలం. రైతులందరూ ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర సాధించుకోవచ్చు. కార్మికులందరూ ఐక్యంగా పోరాడితేనే హక్కులు నిలుపుకోవడం, దేశ సంపదను, ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకోవచ్చు. దేశ ప్రజలందరూ ఐక్యంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తేనే ఉపాధి లేమి, ఆర్థిక అసమానతలు, దారిద్ర్యం వంటి సమస్యల పరిష్కారం సాధ్యమవుతుంది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తాం..!!







దుబ్బాకప్రజా స్వేచ్ఛ



తమది ముమ్మాటికి రైతు ప్రభుత్వం.రైతులకే కాదు.. రైతు కూలీలకూ అండగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.అందులో భాగంగా రైతు కూలీలను గుర్తించి ఆత్మీయ భరోసాను అమలు చేస్తాం. ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు ఉన్నవారికి రెండు విడతల్లో రూ.12 వేలు,అలాగే రైతు కూలీలకు సైతం రైతు భరోసా ను రెండు విడతల్లో రూ.12 వేలు చెల్లిస్తాం. ఇందుకు క్లస్టర్ల వారీగా విభజించి కమిటీలు వేశాం.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అసలైన అర్హులను గుర్తించి మొదటి విడతలో అందజేస్తాం. ప్రజలు ఎవరూ భయపడొద్దు.రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లను తప్పకుండా ఇస్తాం' అని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.పచ్చదనంతోనే మనకు ఆరోగ్యం,మంచి వాతావరణం కలుగుతుందని.. పచ్చదనాన్ని పెంచేందుకు కేంద్ర పథకమైన 'మా కా నామ్ పేడ్' (తల్లి పేరున చెట్ల పెంపకం) అన్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో పట్టణ ప్రగతి, టీయుఎఫ్ఐడీసీ నిధులు రూ.40 లక్షల తో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్ ను, మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.73 లక్షలతో నిర్మించిన ఎఫ్ఎస్ టీపీ (మానవ విసర్జిత వ్యర్థాల శుద్ధి కేంద్రం) లను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పార్కులో పలువురు చిన్నారులను ఎత్తుకొని కాసేపు ముచ్చటించారు.

అనంతరం మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని వడియారంలో చేగుంట మండలానికి చెందిన 70 మంది, నార్సింగి మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ.1, 4,40,000 విలువగల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు, గొల్లపల్లిలో రూ.1.82 లక్షలతో 33/కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సబ్ స్టేషన్ ద్వారా రాంపూర్,గొల్లపల్లి,జైతారం తాండ,రెడ్యా తాండ,హనుమాన్ తాండ,కొత్త వాల్య తాండ, లౌల్య తాండ, సర్కమ్మ చెర్వు తాండాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని వెల్లండించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో 100 మంది విద్యార్థుల సౌకర్యార్థం రూ.1 కోటి 54 లక్షలతో నిర్మించిన మోడల్ స్కూల్ హాస్టల్ ను ప్రారంభించామని, ఇది సిద్ధిపేట జిల్లాలో 13 వ దని చెప్పారు.నియోజకవర్గంలో మొదటగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి మోడల్ హౌస్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లిలో రూ.1.కోటి 50 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కౌన్సిలర్లు, డీపీఆర్ఓ రవికుమార్, ఫారెస్ట్ ఆఫీసర్లు సందీప్, మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## ఈపీఎఫ్ ఖాతాలను ఉద్యోగులే బదిలీ చేసుకోవచ్చు!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్: జనవరి 18ప్రజా స్వేచ్ఛ

ఉద్యోగి ఒక సంస్థ నుంచి మరో సంస్థకు మారినప్పుడు ఉద్యోగుల భవిష్య నిధి అకౌంట్ ను కొత్త యాజమాన్యానికి మార్చుకోవడం ఇకపై మరింత సులభం కానుంది. ఈ ఖాతాలపై ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్ క్రెయిమ్స్ కోసం పాత, కొత్త యాజమా న్యాల మధ్య తిరగాల్సిన అవసరం ఇక నుంచి ఉండ దు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ప్రకటించిన సంస్క రణల ప్రకారం..ఉద్యోగులు తమంతట తామే కొత్త యాజమాన్యానికి తమ ఈపీఎఫ్ అకౌంట్ ను బదిలీ చేసుకోవచ్చు. ఉద్యోగాలు మారేవారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈపీఎఫ్ అకౌంట్స్ ట్రాన్స్ ఫర్ చేసుకునేందుకు ఛాన్స్ కల్పించేందుకు ఈపీఎఫ్ఓ ఈ చర్యలు తీసుకుంది. దీంతో పీఎఫ్ ట్రాన్స్ ఫర్ ప్రాసెస్ మరింత మెరుగు పడుతుందని, జాప్యాలు తగ్గుతాయని ఈపీఎఫ్ఓ తెలిపింది.ఈపీఎఫ్ఓ పోర్టల్ ద్వారా మెంబర్స్ తమ పీఎఫ్ అకౌంట్స్ ట్రాన్స్ ఫర్ చేసుకోవచ్చు. యాజమాన్యాలపై ఆధారపడాల్సిన అవసరం ఇక నుంచి తగ్గుతుంది.

## తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొొచ్చిన సింగపూర్ సంస్థ

-రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

-మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కుదిరిన ఒప్పందం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్ప్రజా స్వేచ్ఛ

హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్న రేవంత్ రెడ్డి తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎస్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఈ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్స్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఎస్?టీటీ ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. ఇప్పుడు ముచ్చర్లలోని మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్నారు. ఎస్‌టీటీ డేటా సెంటర్ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు.

## అప్పాజీ స్వామి నీ మర్యాద పూర్వకంగా కలిసినా రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్



**ప్రజా స్వేచ్ఛ జనవరి 18 శేరి లింగంపల్లి ప్రతినిధి(అశోక్ )**
కర్ణాటక రాష్ట్రంలో సుపరిచితుడైన అప్పాజీ స్వామి నీ మర్యాద పూర్వకంగా కలిసిన నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్ ఆయన మిత్రులు అప్పాజీ స్వామి ప్రత్యేకత మనిషి నీ చూడగానే అయన ఫోన్ నెంబర్ ప్రాబ్లమ్స్ ఇలా అన్ని చెపుతారు అని అక్కడ ఉన్న ప్రజల విశ్వాసం అన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ స్వామీజీ గురించి తెలుసుకొని మర్యాద పూర్వకంగా కలిశామన్నారు. అప్పాజీ స్వామి నీ దర్శించడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు

## మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం తండ్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**ప్రజా స్వేచ్ఛ జనవరి 18 రామన్నపేట ప్రతినిధి**
రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో మండల మాజీ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం తండ్రి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరగగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం గ్రామ మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ ముప్పిడి దయాకర్ నాయకులు కన్నెబోయిన వెంకటేశం వంగాల యాదయ్య కన్నెబోయిన మల్లేశం బాసాని స్వామి బుర్ర శంకర్ కన్నబోయిన వెంకటేశం తిరుగుడు పరుశరాములు బెక్కంటి లింగస్వామి బాసాని సత్యనారాయణ నడిగోటి వెంకన్న సోమనబోయిన రామచంద్రం తదితరులు పాల్గొనడం జరిగింది

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం





**ప్రజా స్వేచ్ఛ జనవరి 18 కాకినాడ జిల్లా,కాకినాడ నగరం**
గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి కాకినాడ యందు 18.జనవరి2025 ఉదయం 7 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ప్రారంభించారు దీనిలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను అందరితో చెప్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ పి శ్రీనివాసన్ డాక్టర్ యమునా డాక్టర్ విజయభాస్కర్ నర్సింగ్ సూపర్డెంట్, నర్సింగ్ సిబ్బంది, హెల్త్ ఇన్స్పెక్టర్ పారిశుద్ధ్య సిబ్బంది మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి సరస్వతి విద్యాలయం 10వేలు 25 కిలోల బియ్యం అందచేత



**ఆలేరు ఆర్సీ, జనవరి 18 ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఆయాగా పనిచేస్తున్న రేణుక తండ్రి రాగీరు అంజయ్య అనారోగ్య కారణంతో ఇటీవల మరణించడం జరిగింది. పేదరికంలో ఉన్న వారి కుటుంబానికి పాఠశాల తరపున పదివేల రూపాయలు 25 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్ సుధాకర్ మరియు మహేశ్వరి, శైలజ, కృష్ణవేణి, లక్ష్మి, ఉపేంద్ర, మమత, అప్రజిత, సావిత్రమ్మ పాల్గొన్నారు .

## గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

### -తూడి మేఘరెడ్డి ఎమ్మెల్యే



**ప్రజా స్వేచ్ఛ 18. ప్రతినిధి. వనపర్తి.**
గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం అని తూడి మేఘరెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందాలి. తాటిపాముల గ్రామంలో70 లక్షల వ్యయంతో గ్రామంలో ప్రధాన సిసి రోడ్డు నిర్మాణం. చెరువు కట్ట బలోపేతం పంట కాలువల మరమ్మత్తులకు ప్రత్యేక చర్యలు శ్రీ రంగాపురం మండలం తాటిపాముల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తారని ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.18 లక్షల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలో నిర్మించే అదనపు గదుల నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని అర్ టి సి బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ సిలిండర్లు, అనేక పథకాలను అమలు చేసిందన్నారు జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకంలో అమలుపరిచే తులం బంగారం, మహిళలకు 2500 భృతి , 4000 పెన్షన్, అమలు చేస్తామని ఆయన చెప్పారు. రైతులకు మద్దతు ధర ఇస్తూనే సాగు చేసిన ప్రతి రైతుకు క్వింటాల్ గో 500 బోనసు ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దజీత గాడిలా పని చేస్తానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనే అని, నేను కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గానే ఉన్నానని, మన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు కాంగ్రెస్ పార్టీనే అని, రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వల్లనే గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన సూచించారు. తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుంది, దాంతోపాటు, నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ రాబోతుందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి %ూాజూ% దీర్ఘకాలికరణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, వన్ టైం సెటిల్మెంట్ OTS వెసులుబాటును కల్పించిందని అన్నదాతలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా గ్రామంలో 5 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు, ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పార్వతమ్మ వెంకటయ్య, నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తాసిల్దార్, ఎంపీడీఓ , పంచాయతీరాజ్ డిఈ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తాటిపాముల గ్రామంలో 70 లక్షల వ్యయంతో గ్రామంలో ప్రధాన సిసి రోడ్డు నిర్మాణం. చెరువు కట్ట బలోపేతం పంట కాలువల మరమ్మత్తులకు ప్రత్యేక చర్యలు. శ్రీ రంగాపురం మండలం తాటిపాముల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తారని ప్రభుత్వం పరంగా అందజేసే పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చూస్తానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 18 లక్షల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలో నిర్మించే అదనపు గదుల నిర్మాణాలకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టిందని అర్ టి సి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ సిలిండర్లు, అనేక పథకాలను అమలు చేసిందన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో అమలుపరిచే తులం బంగారం, మహిళలకు 2500భృతి , 4000 పెన్షన్ అమలు చేస్తామని ఆయన చెప్పారు. రైతులకు మద్దతు ధర ఇస్తూనే సాగు చేసిన ప్రతి రైతుకు క్వింటాల్ గో 500 బోనస్ను ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దజీత గాడిలా పని చేస్తానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనే అని, నేను కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గానే ఉన్నానని, మన పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు కాంగ్రెస్ పార్టీనే అని, రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి గ్రామం నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వల్లనే గెలిపిస్తే అభివృద్ధి త్వరితగతిన అవుతుందని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులను గెలిపించాలని ఆయన సూచించారు. తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుంది, దాంతోపాటు, నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ రాబోతుందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి పి ఏ సి ఎస్ దీర్ఘకాలికరణాలు తీసుకున్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వన్ టైం సెటిల్మెంట్ ఓ టి ఎస్ వెసులుబాటును కల్పించిందని అన్నదాతలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 5లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పార్వతమ్మవెంకటయ్యనాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, పిఏసి ఎస్ డైరెక్టర్ వాసుదేవారెడ్డి, తాసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీరాజ్ డి ఈ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితంలో సంక్షేమ వెలుగులు నింపిన ఎన్టీఆర్

### -వనపర్తి లో ఎన్టీఆర్ వర్ధంతి, పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



**వనపర్తి. ప్రజా స్వేచ్ఛ 18. ప్రతినిధి.వనపర్తి.**
తెలుగు ప్రజల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ఏర్పడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని బి.రాములు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి లో పార్టీ ఆఫీసులో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హాయంలో టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు మర్చిపోరని బి. రాములు అన్నారు. పెద్దమందడి టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఆర్.పెద్ద శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలకు టిడిపి పార్టీ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకుపోయి, పార్టీ బలోపితానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నందమూరి తారక రామారావు, ఎన్టీఆర్ ఈ పేరు ఒక ఉత్సాహం. ఈ పేరు ఒక ఉద్వేగం. ఈ పేరు ఒక చరిత్ర. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతాది అని అన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు నందమూరి తారక రామారావు గారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని, తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణ బద్ధులై ఉన్నామని తెలుపుతూ, ఆ యుగపురుషుని వర్ధంతి శనివారం (జనవరి 19) సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. తెలుగువారిలో రాజకీయ చైతన్యం, ఎన్టీఆర్ తోనే వచ్చిందని, నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్కు ఎన్టీఆర్ సాటి అని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, బి రాములు కన్వీనర్(నాగర్ కర్నూల్ పార్లమెంట్), ఏ.వెంకటయ్య (మాజీ జెడ్పిటిసి), ఎండి దస్తగిరి మాజీ టిఎన్ టియుసి స్టేట్), జాకీర్ హుస్సేన్ (అడ్వకేట్ సీనియర్ నాయకులు), ఆర్.శ్రీనివాస్ రెడ్డి( పెద్దమందడి మండల మాజీ అధ్యక్షులు), యాదయ్య (ఘనపూర్ మండల నాయకులు), బాలయ్య (సింగిల్ విండో డైరెక్టర్ అప్పాయిపల్లి), నాగయ్య (సింగిల్ విండో డైరెక్టర్ వనపర్తి), హుస్సేన్ జగత్ పల్లి, హోటల్ బల్ రాం, ఎండి.గౌసు, వాహిద్, గంధం బాలయ్య(ట్రాక్టర్), బాలరాజ్ చిట్యాల నాయకులు, మేదరి బాలయ్య సభ్యులు, కాగితాల లచ్చన్న సభ్యులు, డి. బాలరాజు కార్యదర్శి, కొత్త గొల్ల శంకర్ (టిఎన్టియుసి జిల్లా మాజీ), దస్తగిరి, సభ్యులు పారుఖ్ సభ్యులు, జి.కృష్ణయ్య నాయకులు పాల్గొన్నారు.

## పురపాలికల అభివృద్ధిపై సమీక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్

### -21, 22, 23 తేదీలలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**ప్రజా స్వేచ్ఛ జనవరి 18 పటాన్ చేరు ప్రతినిధి**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్ మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 21, 22, 23 తేదీలలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, కమిషనర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగియనున్న నేపథ్యంలో.. పూర్తిచేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు.. నూతన పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు జలమండలి ద్వారా చేపట్టిన నూతన రిజర్వాయర్లను ప్రారంభించడంతోపాటు ఇంటింటికి రక్షిత మంచినీరు పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, జలమండలి జిఎం సుబ్బారాయుడు, అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

# ప్రతి ముగ్గురిలో ఒకరికి ఎలక్ట్రిక్ కార్లపై మోజు.. ఐదేండ్లలో ఆటో పరిశ్రమ రెట్టింపు

ఈ దశాబ్ది చివరికల్లా భారత్ మొబిలిటీ పరిశ్రమ రెట్టింపు అవుతుందని గూగుల్, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) సంయుక్త నివేదికలో తెలిపింది. 2030 నాటికి భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం 600 బిలియన్ డాలర్లు దాటుతుందని తెలిపింది. ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో శనివారం గూగుల్, బీసీజీ కలిసి ఈ నివేదిక విడుదల చేశాయి. క్రమంగా ఎలక్ట్రిక్ వాహనాలకు గిరాకీ పెరుగుతున్నదని ఈ నివేదిక సారాంశం. ప్రతి ముగ్గురిలో ఒకరు ఎలక్ట్రిక్ కారు, ఎలక్ట్రిక్ టూ వీలర్ కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ, సాఫిస్టికేటెడ్ ఎలక్ట్రిక్ కార్లకు ప్రాధాన్యం పెరుగుతున్నది. ఇక ఎలక్ట్రిక్ టూ వీలర్స్ కొనుగోలు దారులు కంఫర్టబుల్, అఫార్టబిలిటీ, ప్రాక్టికాలిటీపై దృష్టి కేంద్రీకరించారు. మరోవైపు మహిళల్లో 50 శాతం మంది ఈవీ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. 38 శాతం మంది ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) కార్లకు ప్రాధాన్యం



ఇస్తున్నారని గూగుల్-బీసీజీ నివేదిక తెలిపింది. ఎలక్ట్రిక్ మొబిలిటీ, షేర్డ్ మొబిలిటీ, కనెక్టెడ్ మొబిలిటీ సంయుక్తంగా 100 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు.

## వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్ టీవీఎస్ జూపిటర్.. ఇవీ ఫీచర్లు..!




బజాజ్ ఫ్రీడం 125సీఎన్జీ మోటార్ సైకిల్ మాదిరిగానే టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ పని చేస్తుంది. 125సీసీ పెట్రోల్ మోడల్ స్కూటర్ తరహాలోనే సీఎన్జీ స్కూటర్ డిజైన్ చేశారు. ఈ స్కూటర్‌లో 1.4 కిలోల సీఎన్జీ ట్యాంకుతోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంకు కూడా ఉంటుంది. ఒక కిలో సీఎన్జీతో టీవీఎస్ జూపిటర్ స్కూటర్ 84 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఒక్కసారి ట్యాంక్ నింపితే 226 కి.మీ దూరం వరకూ ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ ఇంజిన్ గరిష్టంగా 5.3 బీహెచ్‌పీ పవర్, 9.4 ఎన్‌ఎం టార్క్ వెలువరిస్తుంది. ప్రస్తుతం టీవీఎస్ జూపిటర్ రూ.88,174 (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.99,015 (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది. ఈ పరిస్థితుల్లో సీఎన్జీ టీవీఎస్ స్కూటర్ ధర రూ.90,000 నుంచి రూ. 99,000 (ఎక్స్ షోరూమ్) ఉంటుందని భావిస్తున్నారు. ఫోన్ చార్జింగ్ కోసం యూఎస్బీ చార్జింగ్ పోర్ట్, స్టాండ్ కటాఫ్ సేఫ్టీ సిస్టమ్, బ్లూటూత్ కనెక్టివిటీ సపోర్ట్ తదితర ఫీచర్లు ఉంటాయి. టీవీఎస్ జూపిటర్ సీఎన్జీ స్కూటర్ ఎకనమికల్, ఎకో ఫ్రెండ్లీ స్కూటర్‌గా నిలుస్తుంది.

పెట్రోల్‌తో నడిచే టూ వీలర్లను తయారు చేసిన ఆటోమొబైల్ సంస్థలు ఇప్పుడు సీఎన్జీ వినియోగ వాహనాల తయారీ వైపు మళ్లుతున్నారు. ఇప్పటికే బజాజ్ ఆటో.. ప్రపంచంలోనే తొలి బజాజ్ సీఎన్జీ మోటారు సైకిల్‌ను ఆవిష్కరించింది. అదే బాటలో ప్రయాణిస్తున్న టీవీఎస్ మోటార్స్.. వరల్డ్ ఫస్ట్ సీఎన్జీ స్కూటర్‌ను శనివారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో ప్రదర్శించింది. టీవీఎస్ తన జూపిటర్ స్కూటర్ కాన్సెప్ట్ మోడల్‌ను ప్రదర్శించింది. త్వరలో ఇది కస్టమర్లకు చేరువ కానున్నది.

## భారత్‌లో ఈ 15 ఉద్యోగాలకు ఫుల్ డిమాండ్.. నిర్ధారించిన లింక్డ్ ఇన్ రిపోర్ట్

ఈ ఏడాది ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్‌తోపాటు 15 ఉద్యోగాలకు గిరాకీ ఉంటుందని వరల్డ్ ప్రొఫెషనల్ నెట్‌వర్క్ సంస్థ 'లింక్డ్ ఇన్' సర్వేలో తేలింది. ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ తర్వాత రోబోటిక్ టెక్నీషియన్, క్లోజింగ్ మేనేజర్లు, బిల్డింగ్ ఇన్‌ఫర్మేషన్ మోడలింగ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు డిమాండ్ ఉంది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలు చేసేవారు ఎక్కువ కావడంతోపాటు ఇండియన్ ఏవియేషన్ రంగం వృద్ధి దిశగా అడుగులేస్తున్నది. ఈ నేపథ్యలో ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్లకు గిరాకీ ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ ఢిల్లీ, ముంబై మెట్రో పాలిటన్



రీజియన్ పరిధిలో అత్యధికంగా ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ల నియామకాలు జరుగుతాయి. ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్ తర్వాత జాబితాలో రోబోటిక్ టెక్నిషియన్ ఉద్యోగాలకు గిరాకీ ఎక్కువగా ఉంది. ఐటీ పరిశ్రమ ఆటోమేషన్ దిశగా పరివర్తన చెందుతున్న నేపథ్యంలో రోబోటిక్ సిస్టమ్స్ బిల్డ్, అసెంబ్లింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్ కోసం రోబోటిక్ టెక్నీషియన్లు అవసరం. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో క్లయింట్ల మంచీ చెడ్డలను తెలుసుకునేందుకు క్లోజింగ్ మేనేజర్ల ఉద్యోగాలకు మంచి డిమాండే ఉంది.

# చాంపియయన్స్ ట్రోఫీకి భారత జట్టు ఇదే

ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీతో పాటు త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు వన్డేలకు భారత జట్టును ప్రకటించారు. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ .. ఇవాళ మీడియాతో మాట్లాడారు. వన్డేలకు శుభమన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. 15 మంది బృందంలో మహమ్మద్ సిరాజ్, సంజూ శాంసన్‌లకు చోటు దక్కలేదు. రోహిత్ శర్మ, గిల్, జైస్వాల్, కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్థిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, షమీ, హర్షదీప్ సింగ్ బృందంలో ఉన్నారు. అయితే ఇంగ్లండ్‌తో జరిగే వన్డేలకు బుమ్రా ఆడడంలేదు. ఫిబ్రవరిలో అతని ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. ఒకవేళ బుమ్రా ఫిట్ అయితే ఆ టోర్నీలో అతను ఆడుతాడు. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. కరుణ్ నాయర్‌కు పిలుపు రాలేదు. ఇటీవల ముగిసిన విజయ్ హజారే ట్రోఫీలో అతను 7 ఇన్నింగ్స్‌లో 752 రన్స్ చేశాడు. వన్డే టోర్నీలకు అతన్ని ఎంపిక చేస్తారన్న ఊహాగానాలు



వినిపించాయి. కానీ సెలెక్టర్లు పెద్దగా ఇంట్రెస్ట్ పెట్టలేదు. బ్యాటర్లు అందరూ 40 యావరేజ్‌తో ఉన్నారని, అందుకే నాయర్‌ను ఎంపిక చేయడం కష్టమైందని చీఫ్ సెలెక్టర్ అగార్కర్ తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా సిరీస్‌లో రాణించిన తెలుగు బ్యాటర్ నితీశ్ కుమార్ రెడ్డికి కూడా వన్డే జట్టులో చోటు దక్కలేదు. శ్రీలంకతో జరిగిన వన్డేలకు గిల్ కెప్టెన్‌గా చేశాడని, అతని గురించి డ్రెస్సింగ్ రూమ్ నుంచి మంచి అభిప్రాయాలు వచ్చాయని, అందుకే అతన్ని వైస్ కెప్టెన్‌గా నియమిస్తున్నట్లు అగార్కర్ తెలిపాడు.

**భారత జట్టు..**

రోహిత్ శర్మ(కెప్టెన్), గిల్(వైస్ కెప్టెన్), జైస్వాల్, కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్థిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, షమీ, హర్షదీప్ సింగ్

# స్పోర్ట్స్

## ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ ఫేవరేట్ పాకిస్తాన్..!

సునీల్ గవాస్కర్ జోష్యం..!



ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగనుండగా.. పాకిస్తాన్, దుబాయి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. టీమిండియా మ్యాచలన్నీ దుబాయిలో జరునుండగా.. మిగతా మ్యాచులన్నీ పాక్‌లో జరుగనున్నాయి. టోర్నీలో ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి. టోర్నీలో ఏ జట్టు గెలుస్తుందో టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ జోష్యం చెప్పారు. చాంపియన్స్ ట్రోఫీలో జట్ల మధ్య పోరు ఉంటుందని.. అయితే, పాక్‌కు మాత్రమే గెలిచే అవకాశాలున్నాయని.. హాట్ ఫేవరేట్ ట్యాగ్‌ను ఆతిథ్య జట్టుకే ఇవ్వాలని టీమిండియా దిగ్గజం పేర్కొన్నారు. మొహమ్మద్ రిజ్వాన్ నేతృత్వంలోని జట్టు రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనున్నది. 2023 వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైన పాకిస్తాన్.. ఇటీవల ఐసీసీ టోర్నీలో ఘోరంగా విఫలమైంది. గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్ దశ నుంచే ఇంటిబాట పట్టింది. అయినా.. పాక్ సొంత గడ్డపై రాణించి టైటిల్ వేటలో ప్రత్యర్థులను సవాల్ చేయగలదని గవాస్కర్ పేర్కొన్నారు. సొంత గడ్డపై ఏ పరిస్థితుల్లో ఏ జట్టునైనా ఓడించడం అంత సులువైన విషయం కాదన్నారు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ భారత్ ఓడిపోయిందని.. అంతకు ముందు వరుస మ్యాచుల్లో గెలిచిన విషయాన్ని గవాస్కర్ గుర్తు చేశారు. ప్రస్తుతం పాక్‌కు అలాంటి అవకాశాలే ఉన్నాయన్న ఆయన.. అందుకే రాబోయే టోర్నమెంట్‌లో పాక్ ఫేవరేట్ జట్టుగా నిలుస్తుందని తాను భావిస్తున్నాన్నారు.

## రంజీల్లో ఆడతారా..? టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చెప్పాడంటే..?

బీసీసీఐ ఆదేశాల మేరకు రంజీల్లో ఆడనున్నట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ముంబయి-జమ్మూ కశ్మీర్ జట్ల మధ్య జరిగే రంజీ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. అయితే, అంతర్జాతీయ క్యాలెండర్‌లోని బిజీ షెడ్యూల్ కారణంగా స్టార్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సమయం దొరకడం కష్టమని తెలిపాడు. దేశీయ రెడ్‌బాల్ టోర్నీలను ఏ క్రికెటర్ తేలిగ్గా తీసుకోరని రోహిత్ పేర్కొన్నాడు. చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు శనివారం బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి రోహిత్ మీడియా ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా రంజీ ట్రోఫీలో ఆడతారా? అన్న ప్రశ్నకు రోహిత్ సానుకూలంగా స్పందించాడు. గత ఆరేడు సంవత్సరాలుగా క్యాలెండర్‌ను పరిశీలిస్తే తాము 45 రోజులుగా ఇంట్లో



కూర్చోలేదని చెప్పాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ మ్యాచులు లేనప్పుడు మాత్రమే విశ్రాంతి దొరికేదని తెలిపాడు. డొమెస్టిక్ సీజన్ అక్టోబర్‌లో ప్రారంభమై.. మార్చి వరకు కొనసాగుతుందని.. జాతీయ జట్టు తరఫున అన్ని ఫార్మాట్లలో ఆడని ఆటగాళ్లు దేశీయ క్రికెట్ ఆడొచ్చని చెప్పాడు. తన గురించి చెప్పాల్సి వస్తే.. తాను 2019 నుంచి క్రమం తప్పకుండా టెస్ట్ క్రికెట్‌ను ఆడుతూ వచ్చానని టీమిండియా కెప్టెన్ తెలిపాడు ఈ పరిస్థితుల్లో చాలా తక్కువ సమయం ఉంటుందని.. అంతర్జాతీయ క్రికెట్‌ను క్రమం తప్పకుండా ఆడుతున్న సమయంలో తమని తాము రిఫ్రెష్ చేసుకోవడం కొంత సమయం అవసరమని అభిప్రాయపడ్డాడు. దేశీయ క్రికెట్‌ని ఎవరూ తక్కువగా తీసుకోవడం లేదని స్పష్టం చేశాడు.



# వీరమల్లు మాట వినాలి..

17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ చారిత్రక యోధుడి పాత్రలో నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. పవన్‌కల్యాణ్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకురానుంది.ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. శుక్రవారం 'మాట వినాలి..' అనే గీతాన్ని విడుదల చేశారు. ఈ పాటను పవన్‌కల్యాణ్ స్వయంగా ఆలపించారు. కీరవాణి స్వరాల్ని అందించిన ఈ గీతాన్ని పెంచల్‌దాస్ రచించారు. 'వినాలి..వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో మొదలైన ఈ పాట జానపద శైలిలో సాగుతూ ఆకట్టుకుంది. జీవితంలో ఆశావహ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ధర్మాన్ని పాటించాలనే సందేశంతో ఈ పాట శ్రోతల్ని మెప్పించేలా ఉంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఆర్ట్: తోట తరణి, సమర్పణ: ఏ.ఎం.రత్నం, నిర్మాత: దయాకర్ రావు, దర్శకత్వం: క్రిష్, జ్యోతికృష్ణ.



# ఓటీటీలోకి 'విడుదల పార్ట్ 2'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి , మంజు వారియర్ జంటగా నటించిన తాజా చిత్రం విడుదల పార్ట్ 2 . ఈ సినిమాకు వెట్రి మారన్ దర్శకత్వం వహించగా.. కమెడియన్ సూరి కీలక పాత్రలో నటించాడు. 'విడుదల' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఫస్ట్ పార్ట్ హిట్టు అవ్వడంతో భారీ అంచనాలతో పోయిన ప్రేక్షకులకు ఈ చిత్రం నిరాశ పరిచింది. అయితే రిలీజై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది.ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 19 నుంచి తెలుగుతో పాటు తమిళం భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కానిస్టేబుల్ కుమరేశన్ (సూరి) ఇచ్చిన క్లూతో ప్రజదళం నాయకుడు పెరుమాళ్ అలియాస్ మాస్టార్ (విజయ్ సేతుపతి)ని పోలీసులు అరెస్ట్ చేస్తారు. దీంతో పార్ట్ 1 కథం ముగుస్తుంది. అయితే అక్కడినుంచే పార్ట్ 2 ప్రారంభం అవుతుంది. స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పుకునే పెరుమాళ్ జమీందారి వ్యవస్థకు ఎందుకు అడ్డం తిరిగాడు. ఈ క్రమంలోనే అతడు నాయకుడిగా ఎలా మారాడు. అతడి జీవితంలోకి మహాలక్ష్మి (మంజు వారియర్) ఎలా వచ్చింది. తనను పట్టించిన కానిస్టేబుల్ కుమరేశన్ చివరకు ఏం చేశాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# క్షమించండి సార్..

### సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పట ివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

# ఆ హీరో ఎప్పటికీ నాకు ప్రత్యేకమే..

### ఊహించని పేరు చెప్పిన త్రిష



చెన్నై చంద్రం త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు తెలుగులో హీరోయిన్ గా రాణించింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరసన త్రిష. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అక్కడ కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. కమర్షియల్ సినిమాలే కాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి ఆకట్టుకుంది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా అంది త్రిష.తమిళ్ లో త్రిష వరుసగా సినిమాలను లైనప్ చేసింది. ఇప్పటికే అజిత్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి విశ్వంభర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటించింది. త్రిష వరుసగా 22 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా త్రిష ఓ స్టార్ హీరో పై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ హీరో నాకు ఎప్పుడూ ప్రత్యేకమే అని త్రిష చెప్పుకొచ్చారు.త్రిష తన కెరీర్ లో ఎంతో మంది హీరోలతో కలిసి పని చేసింది. అలాగే ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. తాజాగా త్రిష ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు దళపతి విజయ్ అంటే ప్రత్యేక అభిమానం ఉంది అని తెలిపింది. ఆయన ఎప్పటికీ తనకు ప్రత్యేకమే అని చెప్పుకొచ్చింది త్రిష . అలాగే విజయ్ చాలా లవ్వబుల్ పర్సన్, అతనితో పని చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అంటూ దళపతిని ఆకాశానికెత్తేసింది త్రిష. ఈ ఇద్దరూ కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. ఇటీవలే లియో సినిమాలోనూ నటించారు. అలాగే విజయ్ నటించిన గోట్ సినిమాలో త్రిష స్పెషల్ సాంగ్ చేశారు.

# ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం



మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492